
ఆత్మవ్యక్తి

కవికొండల వెంకటరావు



గ్రంథకారుని [illegible]

ఆత్మవ్యక్తి



అంకితస్మృతి

నేఁ బుట్టిపెరిగి ప్రేమించునట్టి

ఇంటికి—వాకింటికి

వీధికి—వాడకు—

1892—1908

—"వీరిపాటలు, పద్యములు, స్వచ్ఛమగు దేశ్యప్రకృతిని ప్రాణప్రదముగస్వీకరించి, రుచిచెడకుండ, రంగువాడకుండఁ జదువరుల కిచ్చుచున్నవి. ఇవి కేవలము గ్రామప్రకృతికిఁ బ్రతిబింబములేగాక, మానవ స్వభావముయొక్క శాశ్వతానందమునుగూడ నంతర్లీనముగా స్ఫురింపు చుండును. — —"

పదములు-పాటలు

"అమ్మ!

కాలువపట్టి తాతయకుఁ బుట్టి
నాన్నయును సేద్యమ్ము జేయు చూదునాన్న చెట్టఁబట్టి
మా కెఱుక రానట్టినాళ్ళఁ బోతినట యెప్పుడో?
నీదురీతిఁ బగటు ప్రతిమ యొండె పటం బొండె
జతపడదుగ.

అక్కో చెల్లెలో యుండియున్న
సరిగా నారూప మారూప మావాళ్ళు వాళ్ళని
నిన్ను నా ప నోకసంపత్స్వభఁ గీర్తింపనౌనోళ్ళ !
ఏమన—
తండ్రిరూపు తోడు కోమ్ము :
తల్లియుం గూఁతు రెండొక్కచ్చు నెలయింత్రు
చల్లనగు చూపుల్ నాను చూచాయలన్.

నమ్మవో మాట—అగ,గో!
నీకమ్మ దోఁప నాను యూమెయు వారలయమ్మలట్ల
యాటఁ బాటఁ బొసగు పొట్టి సగపసుకళ
నెసక మెసకంగ మసలువా రిరుగుపొరుగు.

అలభాగ్యం బిఁక మాకు లేదుకద
నీ వావేళ నీ మా ముగుర్ కలిమిన్ దన్వివహించి
జవ్వనమునన్ గాలంబునొందావు.
చెల్లెలుపు ట్టుత్తది: మేము ముప్వురమె.
ఇం దెవ్వం డొకండేని నీ యలరూపమ్మును బోలునే మొ
తెలుపన్ బ్రార్థింతు ని న్నమ్మరో ?

ఒక్కరుఁడు వ్రాయయత్నించు నూహ లెన్నొ:
ఒక్కరుఁడు చిరునగవులఁ జక్కఁబలుకు :
ఒక్కరుఁడు జ్ఞాన మార్జింప నుత్సహించు :
ఇందు నెవ్వరిపోలికై యుందు వంబ !"

"అనుఁగుం బుత్రక !
నాదురూపమును మీ యా ముప్వురఁ నిల్పితిన్ :
కన మీ వృద్ధియె నాదు వృద్ధి యలమీగాయంబ నాకాయ
మెందును మీ రందఱు సేయు సత్కృతులు నన్నుం జాటు ;
మీ రెంతయున్ మని సత్కీర్తి గణింపఁ
జూపు నలయమ్మఁ బుట్టినా రం చిలన్."

పల్లెటూరను మఱుమూల బందుగులను జూచిపోవచ్చి
యేమియుఁ దోఁచకుండఁ
గూరుచుంటిని చావడిఁ గురిచిలోన
సంస్మృతీ !
నీదు చంచత్కటాక్ష మంతఁ జంతసేయంగ నేటికి ?
చెలుఁడు గాఁడు, బాంధవుఁడు గాఁడు, దగ్గఱివాఁడు గాఁడు
తలఁపుగొనఁదగువాఁడు గాఁ డిలను నేఁడు కలఁడో లేడో ?
ఏ కడలఁ దాఁ గలిసి ద్రావి మసలుచున్నాఁడో
ఆ ముష్టిమనిషి కట్ట !

కడచిన పుష్కరంబునకుఁ గన్నులు రెండును బోయి
బాట, సంగడీలదరిన్, బయిళ్లఁ
దను గ్రమ్ముజనంబుల కింపుగొల్పు
రాముఁడుపద మట్టి బావ యని ముచ్చటఁ బల్లవిపెట్టి పాడె
నెన్నఁడో—
యిపు డున్నయట్లు మనసం బోరినంతువు లేనిపోనిదే.

అలపాటుఁ విడదీసి వాని దలపోయఁగా రాదు;
ఎందేని రా దలవానిన్ బడఁబాసి పాటఁదలపోయన్
ముందు విస్తృట్టి దూ కొలఁదిన్ రాముఁడు బావ రంగమని
సంకోచించి గొంతెత్తి వీధులలోఁ బాడిన వానిపాట
త్రుటి వింధున్ గందు సంతంతనే.

3

ఒక్క మానిసి కోయవాఁ డక్కటకట!
మట్టమధ్యాహ్న మెండలో మంటెఁ బొరలు—
చేట జల్లెడ చీపురు చిట్టిముంత
పెద్దముంత మంచము తొట్టి పద్దబడద —
నడరు గుంపులాళ్ళ గుడిసె యుండఁగలదు:
కలదు ధర్మచావడి: చెంతఁ గలదు చింత.

అంతమెండను వాఁ డొక టరయఁ బోఁడు
వెలికిలంబడి యింకను వలినివణకు
"సచ్చిపోతుంటి మాఁ త్రొంగు తెచ్చి సుట్టి
పున్నెమును గట్టుకోనుఁ" డని మూల్గు మూల్గు.—

దోఁచె నామది: "జాలిమై సి చలి సీటు
వీఁడు బ్రదుకంగ నేటికి వృథ టంచు"—
తత్క్షణము వాఁడు స్వగత ముగా త్రమంద
ఎట్టి బ్రదు కెట్టు లగుచుండె నెవరు లేరె
నన్ను బ్రదికించు వార లన్నాయ టంచు
గట్టి కేకిడి మోము చూపట్టె నిట్టి—

అట్టి మోము వేయొండు చూడము మఱికంక-॥

తుమ్మచెట్లవెనుకఁ దొగరుప్రొ ద్దొడుగులోఁ
ప్రక్కఁ బల్లెటెంకివంక నిట్టి
చవితిచందమామ జంట రోహిణిచుక్క
కాంతు లమరఁ గళను వంతుకెక్క

పూచిన పెద్దమ -మిడులు
పూవగెలల్ తలఁదాల్చు తాళముల్
కాచినచింతచెట్లు చిగురాకులుబోసెడు నీడచెట్లు-
ఎంతో- చిరకాలమైతిరి ననుదూరములై యిరుగ్రేవఁగాలువన్
జూచుకొనంగఁ జెల్లెనిసి పోకెడు సుందరమూర్తిసన్నతల్

దక్షిణపుఁబైరుగాలి యంతంతఁ దిరిగి
యెదురుపడనలఁ బెరచాప లెత్తఁజేయ
ననుసరితజనక్రమమును నైదా యూరో
ధవళధౌతబుద్బుదములు తేనుకుచుండె

దూరము సన్నగించు నలతో యనుదీర్ఘపువీథి
నల్ల నేపారుచు నెడ్డునొడ్డుఁ బిలు పానుక
భారపుబల్లకట్టు వెళ్ దారి నడాచుచుండె
గడఁ దాల్చి యొకం డొకత్రోవమాత్రనే
సాలెకు వచ్చిపోవు జనసంఘములన్ దరియించు తోట్రుతో.

తలిదండ్రుల్ తనచిన్ననాఁడె చనిపోఁ
దా నెందో పెత్తండ్రితోఁ జెలియల్ పత్తెగింపోడ నింటఁ
బెఱుఁగఁ జెల్లించినారంట
యొండొరులన్ గ్రిమ్మఱఁ జూపినాఁ డయుద్దేశ్యుఁ —
పెండ్లియై పెద్దయై చెలియల్
దాపున నత్తయింటఁ బతితోఁ జల్వొందుచుండఁగఁ
దా నలకర్ణాటమహారాట దేశముల విద్యన్నేర్చి
యుద్యోగియై శలసంసంగను మోసువాఁచి యొకఁడై
సంసారికాకుండ నందులఁ బ్రాయంబు బుచ్చినాఁడట
—"ఇకెందుఁ వచ్చితే నంట"—
ఈ తెలుఁగుంబుట్టిన వాఁడె యయ్యు సగ మొతిగోనదిం చేస
ఊఁ— —పలపించున్ మది
నోళ్లా కళ్ళ గుఱుతుంబట్టంగఁ
దోఁబుట్టు తాఁ దలక్రిందుల్ పడినట్టి చెల్లః—
అపుడే తన్కించు మాతృస్మృతిన్
కులుకున్ సేవను మాన ;
నావ యుపరిం గూర్చుండి
యంతంతదవ్వులఁ జూపట్టుచుఁ బాయు
చేలఁ బనులన్ బొంచున్న పాలాల
లోఁ దలపోయున్ ;
తలపోయుఁ జుట్టు నుడి నాంధ్రంబెందు విన్పింపఁగస.

౫

నా వెనుతట్టుఁ దప్పెట వినంబడె
నిట్టి కనుంగొనంగ వెన్ద్రోవను జూచితిన్
వడి నిరూపణ సేయఁగ
బంధువో సఖుండో వరభాషిరో యనుచు నూహలు బాఱెను:
కాని బాలుఁడే !
తా వడి వీధి నాడుచు దప్పెటఁ గొట్టెను
నాట సందడిన్.

నన్నించి తఱచకున్నను
వెన్ను తెఱవు నేను జూచు వేడుక లేలా?
అన్నా! ఆ తప్పెట కా
కన్న నులుకు గొలిపి నింట
ఘనప్రతిగుతమున్ మిన్నంకఁ దోఁపఁ జేసెను
ఉన్నె ననుబిలువకుండ
నొంటరి జను నన్.

౬

నంతలోఁ గొన్న యొకగ్రొత్త ముంతఁగోడ
నుల్లికోళ్ళతో మిర్చితో నుప్పుతోడ
నెల్లవస్తువు లోఁకగంప నెత్తుకొనుచు
వెళ్ళుచుండె నింటికి నుల్లి పిల్ల యొర్తు

చెఱుకుతోటప్రక్కఁ జిన్నికాలువయొక్కఁ
జేనుకోసినట్టి కోనఁ బడిన
యడ్డదారిఁ బట్టి యరుగుచునుండ
నా పిల్లయోర్తు వేగఁ బల్లెఁ జేర

పొద్దుక్రుంకెడు
నీరెండ పొడుగుచెట్ల నిల్చినట్టులెనిల్చి కోమలతఁ బూసె
పక్షిసంతతుల్ కూసెను
వాతపోత మల్లనల్లన శీతలం బగుచు పోక.

పల్లెఁ జేరు దారివైపు నే నెఱుఁగమి
నెట్లు పోవు- త్రోవ యేది యంటి
తనదువెంట రాగఁ గనఁబడు ననెకదా
చిన్నిపిల్లయయ్యుఁ జిరునగవున
నన్ను గ్రొత్తగాను నెన్నుచుఁ
దా నెంతో యల్లపల్లె చక్కఁ నెఱుఁగునట్లు
గరువమడర నన్ను గట్టుగట్టును ద్రిప్పి
తుదకుఁ బల్లెఁ జేర్చె దొడ్డపిల్ల
అడిగె నెవరియింటి కనిచెప్పి
యెందున్న నాదు చుట్టములను మోద మెనఁగఁ
దాన యెఱుఁగునట్లు తలచి మాఱడిగెను
చెప్పునంతఁ జూపి చెప్పె నిల్లు.

పిల్ల తనదుదారి వెడలెను
నాదారి నేను జనితి.
కాని యెంతయెఱుక కలదివో లె
పిల్ల కనుబర్చెఁ దనపల్లెనవెడు-
ఫుట్టు తెలివి యాత్మ నిలిచె.

౭

ఆపల్లెనాపల్లె యాచనము చేసి
మాపల్లె కొక్క-బ్రాహ్మణుఁడు దా వచ్చె.
అతనిజీవిత మారయఁగ నచ్చెరువు
మతిగల్గి యొకకొన్ని మతిలేక కొన్ని
పనులుచేసెడుతీరు -పరికింపఁ బాడము
వినువారికగుయెల్ల వింతగఁదోఁచు

చుట్టుపట్టూళ్లలో శుభము నశుభము
దిట్టతఁ దిరుగుచు దెచ్చును ధనము
తెచ్చినయది బొడ్డు దగ్గ-కొంగు గట్టి
మెచ్చట నెప్పుడు నేమఱఁబోఁడు
మమకారముఁ గాస నుఱక లెక్క-పెట్టి
సుమతి నేనాఁడో యాసామ్ము సర్వమ్ము
నంతర్పణం బంచు జాల వెచ్చించు.

ఎంతయుముష్టిత్తి యింతంతచాలు
లెన్నియో గడియించి యెల్లను దాల్చు
వన్నెచిన్నెలు మీఱ వానిని మెచ్చు
మెడ కొకరెండింటి మేలేర్చి వేయు
నడుమున కొకరెండు నయముగఁ గట్టు
తలకొక రెండింటి దలసాగ చుట్టు
మెలపు వానిని విప్పి మిగులంగఁగొల్చు
పెండ్లిపేరంటంబు పేరెత్త డెపుడు
దిండ్లు పరుపులపై దృష్టియే లేదు.
ఒకప్రాఁతయింటిలో నుండుఁ గాపురము
సకలసంసారంబు సాగించువాని
కంటె యాతనపడుఁ గడుఁ దుడ్చి యులికి
యింట ముగ్గునుబెట్టి యివియవి యంట్లు
తోముకొని వండుకొని శ్రీరంగభక్త
సామిఁ బూజించుకొని సరిఁ బ్రొద్దుతిరిగి
పోయిన తరువాత భోజనముచేయు
ఏమెడ నెవరైన నేమండి యన్న-
ఒకమాఱు నవ్వుచు నొప్పాగఁ బలుకు
నొకమాఱు చిట్లించి యొప్పరికించు
వీరువా రనకుండ విశ్వంబు నెల్ల
సారెకు దూషించి సన్నుతిఁ జేయు

కావిపుల్లలు తాటిగాలిసమట్లఁ
కావలసినవి యొక్కటిని కొనుక్కొను
నీ కేల క్షోభంబును నిమ్మఁ బ్రయత్నింపు
నీ కేటికని యెదుర్కొనులు కలవు
మానసనీయుండె నెత్తిమానిసి కాని
పానకా లని వాసఁ బ్రజ లాసించుచుంద్రు.

*   *   *   *

అతఁ డొక్క రేయి నా యరుగుపైఁ బండె
నతను నచ్చోట మంచమున నేఁబండ
ఎపుడు మేల్కాంచెనో యింకఁ దెల్లవార
నపుడె లేచుచుఁ బాడె నిల మేలుకొలుపు
పులిహోర పొంగలి భుజియిస్తుఁ గాని
మేలుకొనుమిా కృష్ణ మేలుకొన్నంత
'పులిహోర' 'పొంగలి' పొడవు గెట్టించు
తలచుకొని తనలోనఁ దాఁ బ్రేలుచుండు.
మంచిగంధముపూత మఱిఁ గోరదు కాని
మేలుకొనుమిా కృష్ణ మేలుకొన్నంత
గంధంబు గంధంబు గట్టిగా నొత్తు
మంధరోద్ధర యంచు మఱి— చేతు లెత్తు
ఆరీతినే కాన్నైనను మొన్న
పారాయణము చేయు వరుస నున్నంటి.

కోడికూయఁగ లేదు కొంత సేపింక-
పాడక 'నిద్రిస్తు' పానకాల్" అనిన
ఆకోడి కాకి మిన్నులచి మేల్కొల్పు
నా కేటికవి యన్న నాకెవ్వ తెలిసె
యని చూతఁ డాసు నే నద్దాని కింక
ననవేమి యున్నది? అతిథిభక్తి నహహా!
దేవుని లేపెడు తెలి పతనికుండ
నీవేళ నావేళ నేటికిఁ దలఁప?

౫

కోయిల! యూరకే యేటికో కూయుచుఁ బోయెద వేల?
ఆగు——
నీ నేయఁగనైన కార్యమును జెప్పవఁ జెప్పిన వినుచున్న వో-
ఆయతమైన కూర్మి నిలుపంగ సనంగి పసంగి
పిమ్మటఁ గాయఁగ లేక యొండొరులఁ బాసి
దవున్ జరియించు భర్త నాప్యాయముతోఁ గలంచు
నలభార్యకు వాదోకపల్కుఁ దెల్పుచూ!
తుచ్ఛవినోదనాదములతో మితిమీఱెడు పట్టణంబు
నందిచ్ఛకు రానిజీవనము నేటికి నిర్వ్యథఁ బుట్టు? యాఁపు!
నుస్వేచ్ఛఁ జెలంగు జానపదవృత్తులతో నవలి మారుతంబున౯
స్వచ్ఛరుతంబు గొల్పి
మనసంగతులన్ విశదంబు సేయుమా!

ఇక్కడకెంతో దూరమని యెంచకు మార్గమునందు నెల్లెడన్
జక్కని చెట్లు కెంజిగురు చల్లని కాలువ నీరు గొంచు
వన్నెకెక్కిన యూపప్పుచేలు
మొవ్వులేయు వసంటులు
కాయుకొబ్బరుల్
మక్కువెసంగఁ గన్గొనుచు మానిని జేరెదు నాదుసాంటలో.
ఎచ్చటనుండునో? కలికి నెవ్విధిఁ గాంతునో
యెట్టివేళ నెమ్మచ్చునఁ జెల్పనౌనో యని
మానసమందునఁ గొంచఁబోకు
నానచ్చినమచ్చెకంటి
నొకనాఁగరభర్మరమాస్యహార్మ్యముఁ గచ్చెరువౌచుఁగాక
యరయందగు నీమునుముందె నిచ్చలున్.

కలదొకచిన్నిపల్లె కలకంఠము!
చైత్రవికాససంపదన్ జెలఁగెడు చెట్లగుంపులకుఁ
జేరెడు నిల్లతికంపుఁబత్తులన్
గలకలమంచు నొప్పునది.
కాంచినమాత్రన నీవు మళ్ళి రాఁదలపవు సుమ్మి—
అందుఁగొన జూసెదు బాలరసాలసాల
మాలలితదళంపుఁగెంజిగివిలాసము జూచిన
యూనవాలుముంగలనె నినాసకుస్మసితకాంతిని
సోరణగండిదొయుంపు లోపలిగది చూపు.

దాన నిశఁ బందుకొనంగను వచ్చి నాదునెచ్చెలి నిమిరించి
నన్నుఁగని చిత్రమటంచును లేచిచూచి
వాకిలినలరించు వెన్నెలలఁ గ్రేలెదం సమ్మ్యారా—
కత్తనిద్దురఁ మెలకువగొన్న సిట్టి గుతి
మొందుగఁ గారెమునీరుత్తో దుపాటల
విని- వెండిఁబందుకొనుతావు నత్తింగి యొలుంగఁ కెల్చు
నాపలుకులవన్ని నీదయిన స్వాదుమునో హాగగీతిక ప్రసుతిక
నీకంటిపాపలో నారూపు వెలయించి
నాకంటిపాపలో నీరూపు నిలిపించి
చూచినట్టిచూపు లెడమాయెనో వనిత!
చూపులెడమాయినా రూపు లట్లేనిల్చి
ప్రేమలెడయింపవో వనిత!
నీపల్కుతీయాన నాపల్కు మలపించి
నాపల్కుపల్కులో నీపల్కు మురిపించి
పలికినట్టిపల్కు లెడమాయెనో సుదతి!
పల్కు లెడమాయినా కుల్కు లట్లేనిల్చి
ప్రేమలెడయింపవో సుదతి!
నీవు నే ననుకొంచు నామనంబున నెంచి
నేను నీ వనుకొంచు నీమనంబున నుంచి
కడపినట్టిప్రొద్దు లెడమాయెనో పొలఁతి!
ప్రొద్దు లెడమాయినా హద్దు లట్లేనిల్చి
ప్రేమ లెడయింపవో పొలఁతి!

సదమలతారకాంధమగు శర్వరి సందెలు భోజనంబులై
కుదురుగఁ గూరుచుండి సుఖగోష్ఠిని నిద్రకుముందుఁ బుచ్చుచోఁ
బదఁపడి దీపముల్ కొడిని భారము దెల్పుచునుండె నింటిలోన్
జదలకునంటు శాంతిమయనాదము చొప్పడుచుండె రోదసిన్

మధుకర బైతుకుండొకఁడు మాటికి సయ్యెడ ముద్దముద్దయం
చెదురుగ మూసియున్న తలుపించుక మూపున నెత్తి కాంతిలో
ముదమున నిల్పుచున్ దనసుమాకృతునన్ గలదాని మ్రింగుచున్
గదలక—

"అమ్మగారు! ముదుకన్ గబళంబొకటంచు" నార్చెడున్-

దయకలయిల్లు ఘుంటినని తానుడియున్ బనిపూర్తిచేసికొం
చయెడఁబదార్థశేషములు సన్నివి కూర్చక యుంజమూవలన్
వయిచుచు వాని కింత ఘుటి ద్వారమునున్ గడెపెట్టె.

బిక్షుకుం గ ఋసిడినట్టి దేదొ తినఁగ లైడి దేదో
విమర్శసేయకే తసదగు చీకుదారి నడతప్పక
నల్లనిమూకుడందు వైచినయది మెక్కుచున్
సతనశేషవుటూరుపు తోడనే చనెన్.

ఇంకఁ జెప్పంగనేటికి నింపుగులుక
గచ్చకాయలు గవ్వలు కాళ్ళగజ్జె
చిన్నిబిన్ని త్రొక్కుడుబిళ్ళ మున్నగాఁగ
నాటలెన్నియొ మేమింక నాడవలయు.

మఱియుఁ సుందరమైనయిందు ప్రతిబింబమును
జలం బందు నేఁ డరయన్
మానిని యేమెడఁ
ముసలియయ్యన్ గాక ప్రాణేశుగన్
దరుణప్రాయుని నందునంచు మును పద్దతి నప్పఁగా పొందు
మమ్మారొ నే నిందుని భాస్యపెట్టఁగన.
నమ్మామడిఁ గనఁ గోరెదన

ఈయఱచేతిన్ జూచితె
యేయేడునఁ గాని యింతయెత్తుగ నోరు టో యమ్మా! సత్తెసబ!
చూ డీయేడున నాదుభాగ్య మెమునవచ్చున

కావునను వేకువనె లేపి
నూవుపొడుము పులుసు పిఱుగు పోసి చలిది నాంచుఁ బెట్టి
యాడుకొ వెళ్ళుమా యంచు వీపుతొలిపి
నన్ను వేగిరింపఁగదమ్మ మున్న-
తల్లి!

రావచ్చును మే మూఁడేడు లావునకును
నెంతయును ముదంబున జూడంగా వచ్చును మా కాటల
నీవుకినియకు మింకఁ నేను నిద్దురఁ బోదున్.

౧౨

అసలే స్వప్నము - అందునాటకము - అంతర్నాటకం బందు-
చూడ సమస్తం బిఁక మిథ్య కాక యెటు తథ్యంబౌను?
కానీ కనుల్ విషయాసక్తిని జూచినట్టివి కదా
వేడ్కన్ గలన్ సర్వమున్.
హృదయావేశము, లాడినట్టి పలుకుల్, - ఇంపైన చెయ్వుల్, కృతుల్,
హృదయమ్మొప్పౌ నలకాలమందుఁ గనులిచ్చట్ బొందు నానందముల్.

* మేలుకొన్న మదికి నెంతో స్మృతినిగొల్పు
సంస్కృతిన మూలమింత కనఁబడ
దొకముచ్చటగను చెప్పుకో వీలుగాదు.
పలువురకును వింతయైన కలయటం దోలిఁ జెప్పఁబోయి
తుదకు నొకటి దాని చెప్పనే.
వేళ రాత్రిరంచుఁ "జెవుడు" వేసములని చెప్పుదున్
కూగుకొనుచు వచ్చినట్టి కుతపనిద్రఁ గంటినం
చారసినది చెప్పఁబోను సంతసంబెఁ దోఁచదే
కాని కలనుగన్న నాడు కౌతుకంబు సత్యమం
చానఁ "జెవుడు" నిత్యము నేనానందము పొందెదన్.

పచ్చనిపచ్చికల మొలచి బాగుగ [illegible] గొబ్బున గుమికూడన్
వచ్చెడు గౌతమీనదిని [illegible]
విచ్చెడు తెల్లతామరలఁ బ్రకాశించు [illegible]
బొచ్చెములేని తేటనుగు [illegible]

నడచితి విహారమానం బఁజేసికొని [illegible]
నచ్చోఁ గంటిన్
బుడకలఁ గట్టెలఁ బుల్లల [illegible]
తీయువారల జనులన్.
స్త్రీలుం బురుషులు పిల్లలు—
తేలిదరికివచ్చు తెల్లు తెట్టను గల
యే తేలికబెండైననునరె [illegible]
దాని నాకట్టుచునున్
కట్టలకట్టుక నెత్తిన్ బెట్టుకొనన్
బుట్టలందుఁ జేర్చుకొని మెట్టన్
మెట్టన్ దవ్వైన గల తమపట్టులకును జేర్చ
మఱలివచ్చుచుఁ జనుచున్

పెద్ద యొక తీర్థమట్టుల సద్దుఁగొలిపి
లంక నెందును దామెయై
వంకవంకఁ బైకిఁ దలచూపుచుఁ బోడఁగిరి
వారిమచ్చునరయుచును నట్టె యుఁకదూర [illegible]!

బంగరుపచ్చతీఁగ మొదపట్టిన హత్తి మెఱుంగుఁ జెందఁ
గాళ్ళం గడియారాలు సొంపిడఁగ
లబ్ధవమోహవిభవాస్పదంపుఁ బైటం
గుబుసంబునూనని యోఱా మొఱి
గుళ్ళను నానుఁ కోళ్ళ త్రుళ్ళం
గతి మాయమట్టు లాగయుఁ
గొమరా లగపించె నేర్పుగో

ఓర్తుక యది
తలను దనయుత్త గంపఁ గొంతయేటవాలుగ
నిడుకొన్న దగుచు నడినడిఁ జను. ...
అది కోడెకాను చూచి
"మఱదలా! ఎన్నిసార్లిట్లు మఱల మఱలఁ దిరుగుదానవు?
సాయ మెవ్వారును లేర?
పుల్లలెన్నియొ యుచ్చేటఁ బ్రోవుజేసి తప్పియెల్లను
నెప్పటికాను మోయు—నిట్లు నీయొంటినేతిపై—
నేనురాన? సాయపడుదున? యంచును సరసమాడె.

అందకత్తె నగియె
నయినప్పుడే యగు నాకరితోడు తనకు నొప్పదనుచు.—
వాఁడు మెఱసె
నెవరితో డవసరము లేక నవ్వినావ పిల్ల నగితివ? యని.

౧౪

గడ్డముపకీరు గౌతమియొడ్డున(జనుచుండె
హిందినొప్పు సుగీతిక దొడ్డగ(బాడుచు(
బైకది గడ్డపుటడ్డు నొకసన్నగతి వినిపించను

ఆతనిపాటనేనపుడు-ఆతనిప్రక్కనపోవుచుండి
సంప్రీతి మాఱువల్కకొని
తేవును మాపును పాడుకొఁగనొ గీతిక యంచు నెంచ
నెడ(గ్రేవను మిత్రునిమాటమంటిలో
నాతరి నంతయున్ మఱచినాడను సంస్మృతిదూరదూరగమై
ఇంటికివచ్చి యిచ్ఛభుజియించు నెడన్ దలపోసినాడ(
జే ఘంటముపత్రిమూని స్మృతి గట్టిగనిల్పు చు
యోజసల్పితిన్
వింటిని వీనువిందుగను వేగముపోయెని పాటమాటస(
'చంటునె' నిద్రపోతిని
తదాదియు నంత్యము తోఁప దెంతకున్.

"పర్సె" యనునట్టి యొక నసుపలుకుమాత్ర
మెట్టులోతోఁచు: వెనుముందు(కెట్టులన్న
మధుమధురగీతికాద్యంతమృదుల ఫణితి
మఱచితి నటందు: "పర్సె" నే తలచు చనుచు(
బూర్వపరపద మెద(గొల్పి ముదము గందు.

అలముని చీఁకటిన్ బయనమ్మై తెరచాపను — చిన్నినావ
యావలిదరి నంటి గాలిఁగొని
యగ్రజలం బిటులట్లు పాయఁగాఁ జలనము జూపుచుండెఁ
మృతిసక్త మహాత్మనవ్వుస్వరూపముం బలెఁ
గనుకొద్ది నూత్నతరభావము నొందుచు నవ్యనవ్యలన్

చిరతరప్రసిద్ధములగు చింతకొమ్మ నడసి
యొకటొక్కటిగఁ దలక్రిందువడు తెలికల విదల్చుకొనుచు
నదీతలాన నగుబాఁ జొచ్చెను పగటిగుబ్బిల్ల మఱచి.
దక్షిణాశాంతమలయవాతాంకురంబు లేడుపాయలఁ
బోనుకొం చినుకసలఁ దిరసోపానపంక్తులఁ
దెరలి తెరలి గౌతమీపుణ్యవాహిని దాంచనయ్యె.
చిట్టిపాపసితొలిచూపు చలువు మెఱసి
యొక్కచు కొక్కొక్కను క్కొక నొక్కచుక్క యనఁగ
సాంధ్యారుణాపుఁబోక సందగించెఁ జిన్నిచుక్కలు
మింటిపై నెన్ని యొన్నొ.

సంతోషస్థాయి కాల్పనిక సకలమును మనోభీష్ట మందంగ
నేనో — చింతామగ్నుండ నయితిన్
చిరపరిచితచింతల్ స్మృతిన్ మేలుకొల్పన్

కాంతాకంఠస్థవాఙ్మయసముదిత
మనఃప్రేమసంబంధమోనా
శాంతంబై భావవిస్ఫురణము
మమశుద్ధాంశురంగాన నొప్పన.

ఎఱుకతిన్నగరాని చిఱుతపాయసమునాఁడు
చెల్లెలాయం చోకపిల్లతోడఁ
దల్లినినేమఱి కల్లబొల్లాటల నాడుచు
రాత్రులఁగలలసయితఁ మేమిర్వురము
నాటనే మెలంగుచునుండి
పలవరింతలఁ బరస్పరము బిలచుకొనుచు
జోకొట్టినఁ దనిసి నిద్దురవోయి
యుదయాన నొందురు ముదముగనుచు
దినదినప్రవర్ధనంబు సుస్థిరము నైన
చెలిమి చేసినవారము- తెలియ దిప్పుడెట్లు విడిపోయినారమో
యింతి యామె యొక్క యత్తింటికోడలై యొక్క-డలనో
కాపురముచేసి దురదృష్టకారణమున బాలయప్పుడే
తనభర్త కాలమంద బ్రదుకుసుగ, మంతరోసి
జీవన్భరంబువోలె నున్నది నేఁడు కష్టాలివుట్ట.

గొప్పవహించునానమెయిఁ గొమ్మ మఱొక్కతె
కొండపిండులన్ దప్పని నాల్గునా ళ్ళటాచనన్.
జఱిగించుతలంపునుండ పెన్ముప్పుగ

మామకా స్తవరుం, బాలికాలని యువప్రసిద్ధు
నాయొప్పాలకుప్పనాథు
నిరు డొక్కట మ్రింగను మృత్యు వక్కటా!
మానిని మోట్లు
నామశోకమానస్యసు స్పృహ నైస్త్రిశాలికన
(ప్రాణపదంపు) భార్యయగు ప్రాయమునందునె పోయె
తత్సఖుండొ నిరతోగ్ర నాశుకియు మోజన సేయుచు
జీవమొల్ల-ఆచానగా ధారనోసి
కనుజాలున భాష్పము లోస్పు సాగకున్.

ఇషిదయొకి కొన్ని హృద్గతము
లిట్టివేయుంకగా నన్ను మొన్న నూ యనిరతి సంస్మృతి కనుచు
నందు తీరాంబు గద్దుగ భావ్యమున్న నజనితంపుటూర్పున
ఘనంబగు దుర్భర భావసంగతిన దవిలితి
మొన్న మొన్నటివి తెల్పగ నట్టివి-వినవోయనన.

ఆలోచింపకనుండెదే-మానగలదా?
అస్మన్మనో దుఃఖశీలాలాపిత్వము
మిత్రరాజముగచాల్లన నాదుపా ల్లంచుటల్- సీ.
ఆలో ప్రామాసిసు దేవతాలయపుఘంటారాన మాలింపనే
లోలో నిటిని సంగ్యనాగ్పు సలవిప్రోత్తంసు నూహింపనే.

వేమఱుగణించు నెనుఁబదిఁ బైమోఁగుచు
దంతపటిమ వదలుచునున్నన్.
నామాతామహసత్తముఁ డేమాత్రము పగను సేయ
కే ద్వైఱ నొకచోన్
కునికెడుదీపముముందఱకును జని
పులకండపల్కు కొంచెము నోటన్ గొని
పటపటరావంబునఁ దనమంచముపైకిఁ జేరి
తఱచగు శాలున్

ముడిఁగినమేనఁ గప్పుకొని పొందుగఁ గూర్చుని
బాలకృష్ణుదుందుడుకుపదంబు బాడుచును
దోడుతఁ దాళము వైచుకొంచుఁ
జొప్పడు తనతన్మయస్థితిని బైకొనుచుండును
జన్మమెత్తి తా నెడరులఁ జిక్కి
దుఃఖమొకియింత యెఱుంగనివాని కైవడిన్

అప్పుడె యన్నముతిని నేనొప్పుగ నావృద్ధపజ్జనొఱగుచు
నింపొదవ్పాటన్ విని
గొప్పగుతదురస్థలంబు కొలఁది నిముసముస.
ఆహా! భోజనమైనదో హాయిగ గాత్రంబునెత్తి యుం గాదు
నాకున్ సీయుత్సాహ మరయ
నెంతో యగువింత యనుచు నొడివితినిట్లున్.

పచ్చనిదబ్బపండుబలె భాసిలుచుంగి
వజ్రరాజమునరిచ్చినపఠంగఁ జేసెను శరీరపటుత్వము
లచ్చిమీాటు మా పిచ్చినపఠంగ, దివి వెలయున్
నడువీధిని నీవు పోల్లిపో— మచ్చిగుబ్బెతల్
హెయలమేరకు మీరయతెనటంమావే?
చల్లనితోటకాలువలవాయులు సాంతకుటీరముందు
రంజిల్లుచు నీవునన్నయుఁ జేసిన కాపుర మాలకింప
మాయుల్లము పల్లవించు
నిపుడుండిన నొండొకగానపోకలన
గొల్లలుగాని పోకలును గొబ్బరిబొండములంచు నంచుచున్
చెంగులపించగాఁ జలువచేసిన తెల్లనిపంచెఁ గట్టి
పైనంగరకాధరించి
నిడుపంచుజరీతలపాగఁ జుట్టి
పైనిం గొప్పబసవేల ముకనీటుగ పైచుక
రచ్చనున్న
నిన్నుంగని మెచ్చరించనుకొనుంగద
పైయధికారియోనియున్
తామరతంపర పోలును కావక బాలక బాలికామణీస్తోమము
చూచి-బందుగులకోసన చుట్టరికంబు కల్పుకొనా
మఱిచూడ నేలయని యూడిన
వారలతోడ నీవు నాయనుటి మాటలజెఱిపి
యుందినవాఁడవు గాదె వియ్యముల్.

అట్టి కాయంబు శీర్ణించి యస్థి మిగిలె
స్వార్జితంబెల్ల యన్యులపాలుబడియె
కూర్మికొడుకులు కూతులు కొందఱుచని
రల్ల యుద్యోగపదవియు సంతరించ

అయినను నీవు నించుకేదనాఘులపాటునుఁ దోఁచనీక
తై-తయితక-తక్కిట-తోం-ధికిట-తై-యని
ముద్దులకృష్ణు మోహనాంఘ్రియుగ్ముల నేమనీయ నింతిసేయు
ముగ్ధశిశువ్రజంబు దాఁ గయికయిఁ జప్పటుల్ జఱచి
కంఠమునెత్తి మొగంబు చూడఁగా.

అని నాదువెఱఁగుపాటును వినిపించుచును
నాడిని జనువు పెనుపాసఁ గ్రాలెఁ
దానకెడు నొకయశ్రుకణము వెనువెంటఁ గవోష్ణముగను
వెంబడి లేవన్
ఆనందమగ్నమగు సమ్మోహనమున లేచిపోని స్మరణాపిడ
నజ్ఞానముచే నేమంటినో నేనని
యనుకొనుచు నూర్పు నేపునకుండఁ

ననుఁ దనయక్కునన్ గొనుచు
'నాయన ! నీదగు వాక్యసంతతిన్ ఘనమగునర్థ్య మెప్పు
నలకాలము నేఁబ్రతికున్న కాలము చనయుడను నంటుఁ
గాని యిపుడయ్యది సంస్కృతిఁగొన్న సిద్ధసమాజము
వయస్సునం దినఁగు సత్వము సంపద శాశ్వతంబులే

కలిగినపుత్రపౌత్రికల సామనుపుచే
నెడబాసినట్టినానారోగములు రిల్ల, బాగ కీటు గంజాయిచుండెద
వేళపట్టు పంచాంగిరీ భోజనం బాయునం దన్వి వహించెతుం
కృతార్థుడాదు-నాతలు(పు)లు వేడె యుండవు
సదా వారి సంగమము నిర్వహించుచున్

అనుచుం గునుసుపాటులును ముందునను స్రాలం
దాలంగెదను నాయు నిమ్ము సద్గుణముబోమ్మ్త
నరిగం బన్నుండునుసి
ప్రక్కన నరిగసర్ల కొంచెము త్రిగిల్లుచు నేను గూర్కగంటి

౧౨

ముసానలియయ్యు నాగ్రస్తముసముచ్చటలాడు నృసింహశాస్త్రి
నమ్మినవధరితాత్మున్నంగ్ది ఘాటపుణ్యవిలాసము గాంచుచుండెం
దాంగదలక తీరము కొనుకొని మనంగోరుచు నేనుదాయ
నేమిది ఋటునంటె పద్ధతి దివ్యకుమాడంగ లేమనుండి
ఆ సదనులగాంచిముని ముని సాగగనిని మహాప్రవాహ
మీవిధి విలసిల్లనోపునని
విస్మితుం డౌచును జెప్ప నాకథ

గంగాధరుండిచ్చినవరముంగాగాని గౌతమమునిముఖ్యుండు
వనులన్ దుంగాద్రిశిటములం బడి
ముంగలం దాం బోవుచుండె మోదస్ఫూర్తిన్.

పిఱుందఁ జూడరాద టంచు-వేడ్కొ-నేని భీతినే
వరప్రసాదుఁడమ్మునీంద్రవర్యుఁదృష్టి నుళ్ళినా
ఝరీమతల్లి యంతరించు: జాలువఱిన గానిఁకన్:—
ద్వారన్ ద్వారన్ మునీంద్రుఁ డల్లి పాయదీసె ముంగలన్

నాసికాత్ర్యంబకనగసీమ వెల్వడి
నవ్యమహోద్ధతి భవ్యమగుచుఁ,
దననడన్ బెనఁగొను తరుమూలనిచయమ్ము
నందందుఁగూల్చి, పెన్ సందడిగను
మునుముందుఁబఱువెత్తి పోలేక నిగ్రింగు
మృగసంతతులయార్పు మించి మ్రోసి,
నడపాటునను ద్రొల్లిపడి దిశలద్రువంగ
ఱాలఱాలను గొట్టి రహిఁజెలంగి,
వెనుకఁజనుదెంచువాహిని విభవ మెట్టు
లున్నదో యని
యట్టె తానన్నమాటమఱచి కన్గొనినాఁడు వనొమ్రసి యతఁడు
లేదు-లేదు-గోదావరి రా దొకింత.

ఆముని క్రమ్మఱఁ దపమున్ సోమధరుని గూర్చి చేయ
“చూడకు” మనుచున్ “నీమంబుననుండుము” యని
యామఱు వరమిచ్చె
మునియు నరిగెను మఱలన్.

పాపికనుమఁ బగులఁగొట్టి
ఆపరానిదగుచుఁ దొట్టి
బొళుకుబొళుకు ముఖరితరుతి
వెలికిఁదొఱగి వెల్లువద్ధృతి

సముత్పులినసంఘమ్ముత్తసంగుచాయల సంకుచుఁబొంగుచున్
మొగిన్-గోమిరేఫుఁగా మినింబలెను
గొప్పగ వెంటను వచ్చుచున్న
ఆయమరనదీసమాసయగు నార్యనదిన్ వెనుఁజూచె వెండి
సంయమి విజితేంద్రియుండయు
'మహాద్భుతమే'యని పట్టనేరమిన్

నదిలేదు: నా స్నిసగము:
మొదలిడిసుప్రయత్నమ్ము మునికి వృథకదా
పదఁపడి వేడె
శివుదయనొదవెను నర మింకొకవరి నుదకము రాగన్

మునియు ముందు సనునసాగ మునికి వెనుక నదిచనెన్
ముని వెనుకకుఁ జూడఁబోను మునికి ముందు నదియుఁబో
దనవరతము గౌతమీమహానదీయసంగ న
మ్ముని వెనుకన యబ్ధిదాఁక పూజ్యమౌచు నది చనెన్.

కకుదముపోల్కి నెత్తుమడిగట్టునఁ గూర్చుని
కోడెకాపు తాఁ గకపికనవ్వుచొక్కుఁ గాని
గాటపుగాదిలిమెల్లు
నుత్తరం బొకతనయుంటుకత్తె కిటుచుండెను
చుట్టినపాగ యొక్కపక్కకుఁ బడిపోవుచున్న
మఱి గట్టిగఁజుట్టక యట్టె నెట్టుచుఁ

కూరపాదులు పెట్టిన చేరువైన చక్కి
నల్లని రేవడియిక్క యద్ది:
ఆకుపచ్చను పసుపుపచ్చని పువులు
బీరపూవులు పూచెడు వేళ కూడ:
కొత్తిమిరిసుగంధారోగ్యకోమలంపు
గాలి వీచెడు కడచెక్క గంధవహుఁడు:
నూగుటాకెట్టపూవులఁ దూఁగునట్టి శనగ
నేలంటిచల్లిన చాలు బెరయు:

అమ్మధ్యసీమ మూడే తుమ్మలు కొమ్మలనువిరిసి తోడరు
నొకటిదూర మొక్కక టింకనుదూరము
నమూమ్రడవ దిఁకదూరమనుచు సంచన నసుకో

వానికంటె దవ్వైవట్టున నొప్పను మేయుమిగులుగడ్డిమేటిబణుపు
అంతకంటెదవ్వై నంతంతమైయొప్ప నష్టదిశల
తాళవేష్టనంబు

అయిన నత్యంతసామీప్యమందు నుండుఁ
జలిపిసాళినవ్వులు పిన్నచెలుని దేబ్బ:
నాతఁడు తనంతకనఁబడునలరు బుణెకి త్రైచినాడుగ
చెలిమోము ప్రక్కకిడఁగ

ఔరా! జవ్వనికెప్పపాటులను
నత్యాస్వాదనమూహించుము మను - పేరంభారఁగనవ్వోలోంచుఁ
దనకొన్ ప్రేక్షస మనోజ్ఞంబు ద్వారన్
దూర్వపుటంకురంబు బెఱుకుగ్
బాణిప్రగల్భక్రియను ద్రోరం ప్రై కలకంకణాక్వణము
తోడ్జ్ ప్రమాత మార్గోగ్రియుఁగన్.

కేవలపరస్పరస్పృష్ట ముగ్ధానిలసన చేష్ట లొప్ప
నండను శిసగసి బూజానుఘులును చవిఁగొను
చావును వెంటాడు సిల్లఁ డరయుడు కించి
త్తావనుకి యొరుబిడకల ప్రోవును శిర సూని
కృంగిపోవుదు వృద్ధస్త్రీ వారిఁ జూడనేరదు—
కానలసినదదియు యుల్లకవ కచొప్పుటగ్.

అరుణతఁదాల్పుముందు నపరార్ణ్యముఁను ధూమ్రమతిసాచ్చుచుండె
నత్తరి నలలేక గాత్రమి యథావిధమున్నది
గోసమూహముల్ దరి దగతీఱుటన్ నెమరు దౌడల నిల్చెను:
గొడ్లవాండ్రు వేళరయుచు నాటలన్ విసివి
యుండను దోఁచకకూరుచున్నవా
రొఱయిక తెల్లు సాలిపురుగుంకుసఁ
బోచమెఱుంగు లీనెడిన్.

ముడుతలువడు తెరచాపలఁ బడవలు
నట్టేట గాలిపడి నడకసెడెన్: గడతెంకనైదినను
గనఁబడుకాలువమొగలు చేరు భాగ్యము గనవే
సామాన్యవిహారపుగడె కేమో గొయికొయింత
ముందత్తె తెంచుచు నాఁడామొయిఁగనుఁగొంచు నడుప
నేమార్గములేని లంకయిక్క నిలిచితిన్
వేసఁగివచ్చెడుననునెద మోసులనిగిరించుకొంచు
మొలచెడుపసితోఁ గాసిలు పులిసస్థలి
యవాసితము పెద్దబయలు వట్టిబయలవమాఁడన్.
కానీ తన్మధ్యంబున జ్ఞానార్థము బెటిగిసట్టి నత్త్వపసులన్
ప్రమానులుగట్టుచు వృత్తుముల్లైన
సుబోధిద్వయమ్ము నరసినవాఁడన్

కలసిన కొమ్మలలోఁ జూతెఁ గలసిన దళసముదయమున
కలిసిన మూలమ్ములు —
రెండు చెట్లు వేర్వేరై మొలచియు —
నేకతముఁ బొందెమోఁ బూర్వపుమైత్రిన
ఆచెట్లతుట్టతుదన్ని లేచిన యాకాశమందు
పృథుసుస్థిరమై శోభించు నొకచిన్ని మేఘము
కాచి పగులు ప్రత్తికాయ తెలుపు కలిమి యొసంగన్
ఆనడుమ నొక్కపిట్టయుఁ బోనెలుగదు.
రావియాకు పుట్టి చలనమున్ మానిన త్రుటి యది యేయన
గానఁబడదు గాలి సుంత కదకొమ్మలనేక.
చెట్టావరించుకొన్న పట్లను
పంపుటాకు పడియున్నది.
ఏపట్టునా సూదిగాలిని పడిచుట్టుక యుండదు చెదరు
శుష్కపత్రమ్ము.
తూరుపున కిముగునీడను జేగుచు,
పల్లల్లఁ బల్లఁ జేరును.
పట్టిఁ జేరికె మొదలునఁ బైఁబడు వేళానుక,
కూరుచుంటి విశ్రాంతిమెయిన్.
తలవంచి యేమి యోచన
తెలిబూడిదనుబోలు పొరలు తీయుచు
నాలోఁ దలపోయుఁదొడంగితిఁగద
కలకాలమునాటి బుద్ధగౌతమిగాథన్.

ఆనిశ మోహానాంగియగు నాలిని ముద్దులఁగూర్చు పుత్రు
సుజ్ఞానముపొంది వీడి
వరసౌఖ్యమహీపతి సూనుఁ డమ్మహీశానిఁ
దపం బొనర్చుటను సత్పథి నష్టపథిన్ గ్రహించి
నిర్వాణముఁ జెందినా డనుచు
బౌద్ధమతాదిమదీప్తి నెంచితిగా.

౨౦

సన్నని జాలచక్కని నడిచాలునఁ శాకువు గట్టి పచ్చని
తన్నారయంగ లేచు తృణదర్పము నంచుచు
గుల్కు రాళ్ళలో
విన్న తెలుంగునాడుచును స్వేచ్ఛగఁ బోయెడు
సోనజాలు నాకన్నులకింపు గొల్పె
నయగౌరవునాగరికంపుఁ బొందుగన్.

తెక్కలయులిపారజిగితో నొక్కెడఁ దలఁగ నిలువఁబడుచు
నొక్కెడ భ్రమణంబు జక్కజమ్ముగాఁ గనఁబఱచుచుఁ
జక్కనితూనీగ యొండు ఝుంకృతిని మీటెఁ

వయివయి జాలుపై జిలుఁగువన్నెతొలంకున
నీటఁ జేరుచుండియుఁ దగులంగఁ బోక

సమలీలఁ దొలంగుచు డాయుచుఁ
లయల్ పాయ లనురంగఁ దా నెగురుచుండెను
నొంటిగనున్న నాతిఁ దోడగు
నిలు పింతలేనిదయు నా నవ్వుబోసిన దాఫు నొప్పుచున్

నిర్మమతాస్త్రిస్థ్యమును నిర్మలవృత్తిని బోవు
నీరవుం మర్మము
నెల్లనేర్చుకొని మూసిన యుండున
తానకశ్రుతిన జేర్మసిగాన్నునే
సకలవిశ్వము నంతయునా నేకంబ!
యం చర్మలి నేఁదలంచు
నది యంతన నొక్క- సింగాన్నత్సుకత

ఆగుచు నగుచును దాటుఁ
సోక్షై యూ నెనుక నానువరాఫు సలుఁగిడెన
లోఁగి నామతి యేమా!
ఆగతి నది పాయుఁనగును యనుకొన్నంతన్.

ఇది

ఇక్కడకు సరి

ప్రబోధసూక్తి

"—తెనుగు కవిత్వమును క్రొత్త దారులలో నడిపించడమునకు ప్రయత్నించిన భావస్వాతంత్ర్యప్రియులలో తొలుదొలుత బయలుదేరిన వారిలో వెంకటరావుగారొకరు—"

సుజన రంజని.

వరుస	[illegible]	రచన
౧	తల్లిప్రేమ	9-11-1914
౨	[illegible]	13-9 -1921
౩	కోయ[illegible]	21-3 -1919
౪	ప్రవాసి	26-2 -1917
౫.	[illegible]	16-9 -1922
౬.	[illegible]	12-12-1917
౭	[illegible]	31-8 -1916
౮	సందేశము	?
౯	[illegible]	20-1 -1918
౧౦	[illegible]	31-8 -1918
౧౧	తల్లి	28-10-1912
౧౨	[illegible]	?
౧౩	[illegible]!	8-7 -1919
౧౪	[illegible]	30-1 -1919
౧౫	సంస్మృతి	11-2 -1917
౧౬.	[illegible]	12-8 -1914
౧౭	[illegible]	10-9 -1917
౧౮	[illegible]	14-2 -1917
౧౯	బుద్ధస్మృతి	7-7 -1917
౨౦	[illegible]	5-9 -1917

పుటలు		
౧-౩౯	స్ఫురణ :- ఆయావ్యక్తి స్వరూప మూలా : సర్వసామాన్యముగ రా గ్నూ సోంద్రవర శ్రీరంగపట్టములందు	ఛందస్సు పద్యాలతో నాము

సవరణ :—

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
౩	౧౧	బంగుళ్లు	బయళ్లు
౩	౧౪	నెవ్వరో	నెవ్వరో
౩	౧౫	బొరిగంగొను	బొంగరంగొను
౧౬	౮	నీకంటిపాపలో	నీకంటిపాపలో
౧౮	౮	గూంగ్రతులిద్వ్యగును	గుంగ్రసులిద్వ్యగును
౧౮	౧౪	దాసున	దేసున
౨౩	౧౦	వడివడిఁజను	[illegible]
౨౪	౫	సంప్రీతి	సంప్రీతిని
౨౪	౧౭	కాద్వంత	[illegible]
౨౮		౧౯	౧౬
౩౦	౭	వినుతిసేయు	వినుతిసేయుము
౩౧	౧౭	సైగొని	సైగొని
౩౬	౬	గడలెంక	గడలెంక
౩౮	౧౨	నయగారవు	నయగారవు
ఊహాలసందర్భము		జానప్రద	జానపద

కాలము

౭-౩|

—అభినవాంధ్ర కార్యస్థాన సుప్రకాశితము—

—అక్షయ—

*


వెల ౧— —౦

*

అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడు గారిచే
సరస్వతీ పవర్ ప్రెస్సునందు ముద్రితము
రాజమహేంద్రనగరము

ప్రకృతి సంపదనము

[illegible] వెంకటరావు



[illegible]

ε

ప్రకృతిచందనము

అంకితస్మృతి

నేఁ జదువుకొన్న

1909-1913 కళాశాలకు—

" A spring of graceful fancy
breaking sweetly in the desert of
College Exercises
first made us friends"

"కళాశాలాకార్యక్రమమను నెడారిలోఁ
తియ్యందనాన వెల్లివిరిసిన
ఒకానొక యొయ్యారఁపు టూహాస్రవంతి
మాయిరువురి నెయ్యమునకు నాదికారణము"

South Indian Hours.

౧

కృష్ణపక్షమున,
నిశ,
వెన్నెలనిరాశ,
నెంతోపెద్దనల్లనిమేఘ మెచటనుండో మూసికొనివచ్చి,
చుక్కలరాశిఁదుడిచి,
కన్నుకన్నుకనఁబడని కారుఁగ్రమ్మె.

నామదిఁదోఁచె నొక్కటి ఘనమ్మగునయ్యిరులన్ గనన్;
—తద్వైకామృతధారవోలె, వఱదందుక తొట్టు,
నదీజలంబు లీయామిని నంధకారమున నాగక,
వెల్లువ జాలువాఱునో?
ఏమిటి కంచు
నయ్యవియ యెక్కడివక్కడ నిల్చిపోవునో?—

ఒకనిముసంబు సుస్థిరత యోజన సల్పితి:
వీనుదోయికిన్, దొకతొక, నీరనాళమునఁ,
దోయదనిర్భరమారుతశ్రుతిన్ వికలముగానిదై,
బెరసి, విశ్రుతమై, వినుకొద్దిస్పష్టమై, ప్రకటితమయ్యె
నిర్ఝరిణీరావము వారిధికంభపంక్తినే.

స్వాదుతరమయ్యెఁ జీఁకటిపట్టునందు
దూరదూరమ్మై వినుచు నన్నీరరవళి. అహాహా !
తామసహృదయజన్యప్రశస్త జానపదగీతికలకంటె
స్వైరమగుచు. ॥

౧

కాఱు నల్లని మబ్బు
కఱజీఁకటగువేళ, గండుమూపాన దిఙ్మండలమునఁ,
బశ్చిమదిశ,
రవిపడ్డపాటున నిల్చె:
దానిపై నెలవంక కానుపించె:
ఒక చిన్ని చుక్క
పాయక సుంతిదవ్వయి, చుక్కలచేనికి జోడుగాఁగ,
మిన్కు మిన్కనుచుండె:
మిగిలినదెల్లను, గాలి వెలుఁగు లేక,
కనుకొలంది నిశ్చలమయి పాఁచు,
నిమ్మకునీర్వోసినట్టుల యొప్పారె నలుకు డెడసి:
శాశ్వతంబుగఁ దోఁచె:
నా సర్వదృష్టి చారుసత్యప్రతిష్ఠ గోచరమునయ్యెః
చిఱుత నెలవంక తనికెడు జిలుఁగు చుక్క
క్రింద నీలంపునీటి మ
బ్బెట్లు సతమౌ!? ॥

౩

"చిన్న మెఱుంగు గుల్ల !
దరిఁ జిట్లితివే యిటు కాలఁ ద్రొక్క !
నె ట్లున్నతభంగతాడనమహోద్ధతి నోర్చితి వీవు ?"

"బాలకా !
ఖిన్నపడంగ నేల? పరికించుట లెందుకు ?
నీదునాటలో భిన్న మొనర్చి,
యిప్పుడు వివేకముతో నను జూచువాఁడవా ?
మున్ను సముద్రగర్భమున మోదమునన్ నివసించి,
నీటితోఁ,
గ్రొన్ననవంటి యన్నురుగుకొట్టకొనన్ మిసలాడు
కాంతితో,
వన్నెల పెంపు తోడ,
మలయానిలలోలవిలాసవైభవ ప్రోన్నతితో,
నఖాతపరిపూర్ణ మహామహిమంబుతోడ,
నేనున్న తెఱంగు
నే నమెడ నూనుచువచ్చు క్షణక్షణప్రభన్
గన్నులఁ గాంచినాఁడ వెటు కావో — అటే —,
ఇపు డిందు నేను నీ యిన్నడ భిన్నమైన, మది నెంచకు,
ఛేదఱికంబుదాన నే. ||

మంగలికుఱ్ఱవాఁడొకఁడు మక్కువఁ
బ్రాఁత సనాయి జోడుపై,
బొంగురుతంబు, సన్నసుతి, పుట్టుచు, గిట్టుచు, నట్టుకొట్ట,
గాలిం గడు బూరటించి యొకలీలను, బట్టమి నొక్క లీలఁ,
బాడెంగద వాని యింటిపెఱటిన్
నడువీధికి మాఱుమ్రోయఁగన్.

గొడుగటు లాకు లొత్తుగను గూడిన గుజ్జుతురాయిక్రింద,
నయ్యెడ, నిలుపోంతఁ బొంచి, యొక వృద్ధవితంతువు
జంతికొక్క టమ్ముడువడ కట్టె యుండఁ,
దనముం దడి పెట్టుక, పుట్టెడాస వేచెదు;
నొక యీతకుంచె వెడ నిట్టటు నీగలఁ దోలుకొంచు.
నాబిడకు వినంబడెన్ సరసఁ బిల్లనిపాట
దినాంత రాగమై

సాయమునందె వేళ చలి సన్నగ వైవను
చెంగు జేర్చుకొం చాయన వించు వించు,
మనమం దది యెట్టిదికాఁ దలంచెనో?
“ఓ యయ! పాడుచుంటివిర! యొప్పుగ!
నాదగు పెండ్లినాఁడు సన్నాయికి నిన్ను బిల్వవలెరా!”
యని యాడెను, నిస్పృహాస్మృతిన్.॥

ముసలి తాత యొకఁడు
ముందుఁ దాఁ డెంతయో శ్రమ వహించి లాగి సాగుచుండ,
త్రాళ్ల నినుపపడవ
నీళ్లకెదురు మెల్లఁ బోవుచుండెఁ, గాల్వపాదుగు మఱచి.

అతని చిన్నిమనుమఁ డావెన్క-
చుక్కానికడలఁ గూరుచుండి,
కడవ నున్న చల్దిఁ గుడుచుచుండి,
తలనెత్తి కెడమచేఁ ద్రిప్పుచుండె దాని నప్పుడప్పుడు.

గాలి లేదు :
చాప జాలరువోలెను వ్రేలుచుండెఁ గొయ్యఁ బెనచుకొంచు,
వెనుక ముందుఁ బడవ
వేఱొండు లేదయ్యె; నీటియందుఁ దానినీడ తక్క.

ఈఁదు గేదె యైన-
ఎంచి తలఁగిపోవు; దాని కడ్డుపడఁగఁ దలఁపఁబోదు :
పడు చొకర్తు
దానివైపునఁ జూచుచు ముంచినట్టిబిందె ముంచు మఱల :

పడవ నడక తీరు-

పడవ లాగెడు తీరు-

పడవ బరువు తీరు-

ఎడఁదఁ గొల్చి, వృద్ధు నపహాసించి, బిగ్గఱ నేనంటి-

"ఇట్లు పోవఁ జేరు టెప్పటికని"

కుఱ్ఱవాఁడు

పలికెఁ గొనసరెడునగవుతో

చిటికలోన రేవుఁ జేరమ యని

వృద్ధుఁ డూఁచుఁ ద్రాటి విసరున

ను స్సని-

ఎప్పుడైతె నేమి యేటి కనియె. ॥

* ౬

అసురసంజను - చుక్క - అగపించెను

అపరదిక్సతి - తిలక - మనిపించెను

పిట్టరుతములు - చేల - వినిపించెను

కట్టకడపటి - పల్కు - కొలిపించెను

ఏరు నిండ - నీరు - ప్రవహించెను

ఇసుక తిన్నెల - ద్రావాలు - మోహించెను.

కార్తీకమాసచంద్ర స్ఫూర్తికి నెడమీయఁ
ద్వరితముగఁ గెంపుజిగిన్ మూర్తిని బెంపొందించి,
మహార్తములో నర్కబింబ మున్నటె క్రుంకెన్.

అంత్యసంధ్య యొకింతసే పాకసమునఁ జెదరి,
క్రింద నదీతలసీమపైని, దనదు ప్రతిబింబరక్తిమ
తునకఁజేసె, వాయుపోతంబులు దదర్ఘ్యాభాతి వీవ.

జయగణ మార్కండేయాలయ ఘంటల మ్రోగుచుండె:
లక్షించి వినన్, జయశంభో యను నుతి
యాలయ సుప్రదక్షిణములఁ బ్రస్ఫుట మయ్యెన్.

వాసరముగూడ నది సోమవాసరంబు;
సకలజన మాలుమగలును
నొకరి వెనుక నొక్కరిగఁ బోవుచుండ్రి -
అం దుదకమాడి
గాత్రమీాతోయముల తేటఁ దీతఁ గనుచు-

వారి కెదు రొకండు వచ్చెడు
బొట్టెండు - —

కూలినాలి కెందొకుదిరి, యపుడె పుట్టగోఁచి పెట్టి
పొట్టపోసికొనెడునట్టులఁ గనుపట్టెఁ బొట్టయెత్తు.
వాఁడుచేతఁ గొన్ని వాసించు లేఁగెంపు మేల్గులాబిపువ్వుల
మెలపెసంగ గుత్తులుగను బూని కొనిపోవుచుండెను;
ఎరి కొఱకో?
అల యొయ్యారి యెవతె తలను దువ్వుకొనుచు
నలపూలు తుఱుముక శివునిదర్శనంబుఁ జేయనెంచి
వడిగ వాని బంపి చిడిముడి నున్నదో?
కుబ్జ తనకు జీమకుట్టినట్లు - ఒక్క - ఒక్క - అడుగు
లెక్కించుకొనుచును బోవుచుండె మెల్లఁ బూవులు గొని;
కొనుచు నంతలోన -
కూనరాగము నెత్తి మోహనంపుఁబాట ముచ్చటాడె:
కలదె వానిమదిని నెలకొన్నయొకకన్నె
వలపులేని వట్టపాట కాక?
అంతలోనఁ గనియె
యజమానురాలాపె వచ్చుచుంట దవుల,
జాలకుండు పాట మాని మందపదవృత్తి మానుచు -
పఱుగుఁ బఱుగుఁ బోయె నెఱుకవడక -
కాని నాదుడెంద మానాటిసుమవహు నర్మగీతికతన
నైజరాగ మొందు గూర్చుకొనుచు, నూహింపఁజొచ్చెను
ప్రణయ సార్థకమగు భావమేదో?॥

పటి కోయవ్వ! యింక నీవిందు మసలుచున్న దాన
వదేమిటో యుండి యుండి చెఱుగుకొనుచుంటి
నూర్చివేసిన పొలాన?

కళ్ళ మై పోయె:
నేమియుఁగానఁబడదె నీదుదారిద్ర్య మిందు గణింప;
నకట! వృథగ శ్రమపడుచుంటి వో వృద్ధురాల!

బండ్లమీదను దోలించి
వడ్లరాశి దద్దళపుగాదె నిండించెఁ బెద్ద కాఁపు:
కోత నూర్పుడు కూలీలు
జీతములని కట్టలెల్లను కొట్టుక యట్టె చనిరి:
మిగిలినది యింత యుండిన
మొలపుఁదుడిచి యింటిమూలది కొంపోయె మంటికంట:
దోచుకొనిపోయిన విధానఁ దోఁచుచుండె నట్టిదయి యీస్థలం

బిందుఁ గట్టు! నీకు దొఱకునది యేమి?
యూరక కఱకుటెండఁ గాసిలుచునుంటి
వీవార్ధకమున —నసుచు

నొంటరిగ నొక్కచోఁ
బొల్లు నొకటఁజేర్చి చేట నూదెడు ముదుసలిస్త్రీ నొకర్తుఁ
గాంచి పలికిన,

నాపై వికాస మూని
మాపటికి నివ్వి నాపొట్టమాత్రమునకుఁ జాలవా యంచుఁ
దనయొడిఁ గ్రాలుచున్న ధాన్యమును జూపి, తెలిపెఁ
పేదఱిక మనక:

బాబు! నేనును నింకిందు వదలివేయు ప్రాలుమాలినతుక్కు-
నాపత్తు లెల్ల పడయఁగల వాత్మభుక్తిని వలయునంత:
అమలసంతుష్టికల్పకం బలరునట్టి
నాదు జనపద ఫలిత మనంత మనుచు.

౯

మునుముందుఁ గ్రుంకెడు ముదుసలిపొద్దు
అద్దరినీళ్ళలో నందగించెడిని,
చిన్నారి మాతంగి చెంగలిగడ్డి
తడుపుచు దులుపుచు దరిని బెట్టుచును
ఇద్దరినీళ్ళలో నింపు వహించె,
నీళ్ళలో వారల నీడలఁ జూచి
కడసంజగడియల గడపితివింత,

వర్చస్సు గొల్పెడుఁ బడమటిపొద్దు-
స్వచ్ఛతఁ జూపెడుఁ బచ్చనిగడ్డి-
అయినప్పటికి నాదు నాత్మ- అదేమొ?
నీళ్ళ నల్లాడెడు నీడలఁ దగిలి
చిన్నటియలకల్కఁ జెందె ముదంబు!

౧౦

ప్రొద్దునే పట్టినట్టి యా పెద్దముసురు
పట్టినది పట్టినట్లుండె వదలకుండ;
రాత్రిపడి చీఁకుచీకఁటి క్రమ్ముచుండె;
రాజమార్గంబు బందమై ప్రాముకొనెడు;

పచ్చగడ్డి మోపుల తోడఁ
బలువురాండ్రు నిలువఁబడినార లంగడి విలుచుకొంచు.
వారిలో వృద్ధురాలొకర్తు కొరసిల్లి యాత్రమున గేకలిడుచును
నందఱఁ దన మోపు కొనఁబిల్చు:
వారిమున్ముందు బెట్టె మంచిమోపను: కానియే రెంచి కొంద్రు?

చీఁకటిఁకఁబడె వానచీకాకు హెచ్చె,
నేరిఁ గొనువారిఁ గాంచ దావృద్ధురాలు.
ఆపె మున్ముందు మోపుతో
నాసకొద్ది వేచియుండెను: కడసారిఁ జూచి పోవ;

అంతలోఁ బెద్ద యాఁబోతు, మంతనమున వచ్చి,
మోపును బెఱికి, కొమ్ముచ్చుపడఁగ, మేసిపోయె
నెవ్వరు కల్గఁజేసికోరు: వృద్ధురా ల్సుంతయు న్నేరదే మఱల్ప

చిమ్మి పాఱవేసిన చినిచిన్ని కట్లు చేతఁబట్టుక,
చీఁకటిరాత్రి వాన నేడ్చు చింటికిఁ బోయె నావృద్ధురాలు

ఓసి! సింహాదిరప్పన్న! ఊఱుకోవె యంచు వెన్గూలివాఁ డనె:
ఆఱున క్షుధ?

౧౧

ఓ! గోపక!

యవతారము రాగంబున నెత్తుకొనుచు రంజిలుచుంటే!

నీగోవు మేఁత

చెంగట సాగ నెదుగుపచ్చికలను -చక్కఁగఁ గనుచుఁ!

నీవు తలంపవుకద యేతావున గూర్చున్న యదియు:

తావకపీఠంబో వల్లవ!

ఎవ్వరో చనిపోవంగట్టిన సమాధిభూమ్యున్నతమే!

నీముందుఁగల ప్రదేశ మ్మమృత కాయమొ

యునుదహించినదగుఁ జూ! ఏమాత్రం బెఁదఁ గలచదె?

నీవాదము నీదె యనఁగ నెగడెదు వౌరా!

అదియే సమ్మృత మాఁబో!

మదిఁ దలపోసినకొలంది నాకటె తోఁచుఁ

వదలఁదగు రుద్రస్థలి ముద మొదవించెడిని

నిన్నుఁ బొడగాంచు తరిఁ.

కావలసినవారి కన్నీరములవెచ్చ, జల్లార్ప

వాన యాచాయఁ గురియు:

అగ్నిసంస్కార మహాపరితాపంబు తీఱ

మారుతము లీతెన్ను నొలయు,

సంచయనసమయ సమ్మార్జనవిషాద మడఁగ
శాద్వలము లీయెడఁ జెలంగు:
చేసిన కర్మనశేషవిపాకంబు తుదిముట్ట
గాన మీఁచదును బఱఁగు:
చల్లనగుచు, దిగంతసంచార మగుచు,
గోభజిత మగుచు, భవత్సుగోష్ఠి యగుచు;
రుద్రభూమియె యిది సమున్నిద్రమైన తావు కాని?
యో! గోపాలధామ! తలఁప!

౧౨

మింటఁ బశ్చిమమునఁ గంటి కింపగు
శోభ,
నెఱుపులోఁ బ్రొద్దు క్రుంకెడిని వడిని:
అంతలో
నా యెఱ్ఱ నందంబు చందంబు పంటకాలువనీట.
బ్రతిఫలించుఁ: బ్రతిఫలించునో లేదో
యతిసమంచితవృత్తి మందమారుతము లందంద,
కలచుఁ: గలచిన పాటునఁ
గడనున్న నామది సరసకవితాభావ సౌఖ్య మూను;
సౌఖ్య మూనినయపుడ యాశాంతమునను తన్మయుఁడనౌచు
గందు నస్త మయతమము: విందు రాత్రినిశ్శబ్దంబు
విశ్రుతముగ నీటికిని గాలి కందని నియతి మెఱయ.

వినెడుకొలందిఁ దీయమయి, వీనులఁ జొక్కుడుచుండె
సాకెవిన్నను విను. గీనదే సరళనాదసమార్ద్రమె
సంజ- సంజ- నేను నడనునుండి క్రమ్మఁలుచునుండగ
వారలు గడ్డినమ్మిరయో పనిముగియించియో
వడిగఁ బల్లెకొ యిండ్లకొ వోవుచుండఁ ద్రోవను,
గనుజీఁకటం దెవరియంతన వారల మేగునంత
ముందిఁకఁ నొక దవ్వు నుండఁగనె
తోఁచకెలుంగమరించుకొంచుఁ, బాటను గొలిపించి,
పక్కిఁజనుతావునఁ గోకిలకంఠమాధురీస్వనమటు
స్థాయిఁ బెంచి,
యలచాయినె దవ్వగుచున్ సమాప్తమౌ,
జనపదకామినీ మధురసాంధ్య సుగీతిక
లింపు నింపుచున్.

నడరహ నెమ్మహూర్తమున నా కవి విన్నదు
సమ్మహూర్త మం దొడలు రసప్రహృష్టమగు:
కాయ్యన నయ్యది సన్నగించు నప్పుడు
స్మృతివోలెఁ బైకొనుచుఁ బొల్చు హృదిన్ సతమున్ సశేషమై
పడఁతులు మాలవా రయినఁ
బాటకు వర్ణము వృత్తి మున్నదే?॥

స్వస్థలామృత సౌఖ్య సంపతితుఁ డగుచుఁ
దలఁపు నిది యెల్ల వింతగఁ గలచుచుండ,
నేరు లేనట్టు కేరున నేడ్చువాఁడు
భూతలానకు శిశువొక లాతివాఁడు.

ఒక్క మో మిందు నారసియుండమి, నతఁ
డందఱిని గ్రొత్తఁ జూచుచు సందియపడు:
ఇన్ని భాషల నొకటైన నెఱుకపడమిఁ,
బలుకు నతఁ డేదియెదియొ యవ్యక్తముగను.

ఎవరికెటు చేయి వెలిఁబుచ్చ నేమొ యనుచు
గుప్పిలిని బట్టియుంచు నిగూఢముగను:
మెత్తనగు కెంపుటంజలు మెలఁగజంకి
నడలు దెలియఁ గోరుచు వాని ముడుచుకొనెడు.

సాధు లోకము !
అతని సుస్వాగతమున సత్కరించుచు
దరహాసచంద్రికాంకురంబు లీరికలెత్త,
ముదంబు నెత్తి,
గాన మొనరింపనగును నీ కరణి నెఱుఁగ.

"పొడమెనునో నీకునిద్ది యపూర్వముగను: కాదురా యన్న!
ప్రాఁతదా మేదిని యిది
ఇచ్చటే నీకుఁ దెలియఁగ వచ్చువారు
తల్లిదండ్రులు వలయుబాంధవులు చెలులు.॥"

వ్రేళ్ళు పెల్లగిల్లి,
పెద్దగోదావరిఁ వఱదకాలమందు దరిని బడ్డ
రెండు పెద్ద చెట్లు
మండువేసంగిలోఁ జిన్నిపాయయందుఁ జీకువాఱు.

ఆచెట్లఁ మునుపొక్కనాఁడు గని
పద్యంబొండు నేవ్రాసితిఁ.
ఏచెట్లో యిపుడెంచ నాకులేవి? ఏవీనీడ లేదీరుతం?
బాచంద్రార్కము బుద్ధ సంస్కృతిని నూహఁ గొల్పు
బోధిద్వయీప్రాచీనమ్ములు
చాపకట్టుగను, నేలఁగూలి జీర్ణించెదుఁ.

విపులస్కంధము పాకుడుఁ గొనియె:
వేవేల్గొమ్మ లాకారమాత్రపుఁజూపు ల్బచరించుఁ:
బీచువలె వ్రేళ్ళ ద్దారముల్ వ్రేలి తీరఁపునాచుఁ బురడించు:
నీరములఁదేలఁ దూగు రెమ్మల్
రీస్పృపముల్ పోనిక సాగి నీచుఁగొను:
వాసిఁజూడ డొక్కండటుల్.

పద్దె మొకదాని మున్ను నేవ్రాసినట్టి వాసననొ: ఏమొ?
నామనం బాసఁ గొనియె;

ఆనడిచెట్ల నంతంతఁ గంటి
నీలవాతావరణమందు నిల్చి నట్ల.

౧౬

పచ్చనిసస్యరాజమ! విపంథను రాత్రివేళ
నూరకే యిచ్చమెయిఁ జలించుచును,
నింపు వహించెదు వేమిచెప్ప!
నీముచ్చట లెవ్వియో తెలియ
మోదమెసంగను మేము దీపమున్ దెచ్చుటఁజూచియా
తెలివితెచ్చుక యట్లు రహించుంటి వీ

వనుచుఁ
నేఁ జనుచుంటిఁ
గ్రామ్యోలక లంతంతై తలలూపు చేనునడన్—
గాలి యొకింతరివ్వనుచు వెన్నుంబుల్కలెత్తించులోపున
నాదీపము చేతనాఱెను:—
మహామోదప్రసిద్ధంబుగన్ గనవచ్చెన్ ససియెల్ల,
చుక్కజిగిలోఁ, గాదంబినీకాంతిలోఁ,
దనసీ డించుక తోఁపరానిదయి,
యంథంబంచె యందంబయై॥

౧౭

తీయనిభావ మెంతో యలతెన్నునె పర్వెడు: కోకిలంబ !
కో! కో! యని నీదుకూత నడకోన వినంబడి మాఱుమ్రోయ
నేమిరా !
యిగురొత్తుచింతకొన కెక్కుచుఁ గొమ్మల చాటుమాటులో
సోయగమైన నల్లనెరసో యన డాగెదు వౌర !
నిండునీ క్రొమ్మయుకొలంకు వంకను
బ్రిమోదమునన్ విరమించి తద్దిరా !

పాయమువంటి యమ్మధువు పాసె నినున్ ;
సహకారపాళికిం బోయె ఋతుప్రశస్తి ;
వలపుంగొను దక్షిణవాయుపోతముల్ మాయములయ్యె ;
మబ్బు వినుమార్గము గ్రమ్మె.
ప్రయోజనమ్ము నీ కేయెడఁ గానఁబోను.
వినికింత తగుల్వడఁగన్ రహించి స్వస్థాయిఁ
దదైకసారస నిసర్గము దోఁపఁగఁ బాడుచుంటి వాహా !
ఇఁక మామకీనశ్రుతు లంతకుఁనంతకుఁ దన్మయమ్ముగన్.

మృదురసపుష్టి నీ వటుత నీను స్వరమ్మటు మూల చింతపైఁ
గుదిరె నెటూ? రసాల మిఁకఁ గోరవె? నిశ్చయ
మొక్కొకప్పు డిమ్మెదకు విషాదసంగతముతే
యనలెత్తగసేయు మాధురీమధునిభమైనసంస్మృతుల
మానసమర్మము లెందునొక్కటే.॥

౧౮

వానకుఁ బిమ్మటన్ జరమభాగవిలాసము మీఱ,
భాస్కరుం డూనెఁ గదన్న! ఎట్టిని మహోజ్జ్వలకాంతి,
సమస్తవస్తువుల్ తో వెలుపెక్క తోఁపఁగను,
తోరపుమోదము పుట్టినట్టుగన్ గానపరంపరన్
శుకపికావళి ఱెక్కల నార్చి పేర్చగన్.

సూనవిశేష మంతటివిచోద్యముగన్ వికసింపనేర
దేచాన వయోవిలాస మలచాడ్పున నంగచయమ్ముమానతే
దా నవకంపు మాఱువున కయ్యదియే
నవతన్నుఁ జెల్లుబో!
మానముతోడఁ జూడనగు మాద్రిని సొంపు వహించె.
ఏరికే నేనుడిఁ దెల్పఁగల్గుదును?

ఎత్తుక నాదగుచిన్నిపుత్రు నజ్ఞానుని గొంచుఁ జూపితిని
చక్కని సూర్యుని మవ్వపుంజిగిన్.
వాని కపారమై నయనపర్వమ్మై విలసిల్లె మోముపై.!

౧౮

మూనతిరిగి పెలుగుచేలు ముదమొసంగఁ జూచుకొం,
చానదుమను గలుపుమొక్క నక్కడకడఁ బెఱుకుచున్
వాననీరు కట్టుకొనుచుఁ, బచ్చగడ్డి గట్టుపై
నానవాలుపడిన నడను, హాళికుండు మఱలినన్.

౧౯

పెద్దచెఱువు కళింగల పిట్టగోడ పైని గూర్చుంటి
నెటో పరధ్యాని నగుచు:
ప్రక్క జలపాత గిరి ప్రతిధ్వనిని వినియొ?
ముందు నెఱిఁబచ్చసస్యంపుఁ బొందు గనియొ?

కాఁడి సమతఁబోవు బాడువలో తాళ్ళు
నిట్ట రక్షకభటులట్టు నిలువ;
క్రిమికీటకంబులు క్రింద గుబురుపొదఁ
గీచుమంచును శబ్ద మాచిచేయ;
నిశ్చలంపుఁ గొలంకు నీటిని లాగి
తటాలు బల్లలఁ బొర్లి తూలుచుండ;
సంధ్యకాంతిని బాసి సన్నసన్నఁ గడిమిచెట్లు
పంచను గుస్కుపాట్లు పడఁగ;
నెన్నకొనుచును, నెమ్మది నింపు గొలుచు,
భాషకు నతీతమైనట్టి భావ మమరఁ జూచుచుంటిని.
వింతగఁదోఁచుఁగదర యొక్క వేళనునొక్కొక్క చక్కచూపు!

కొంతవడ కొండుగోపండు
గొండఁదప్పి దొఱకినటువంటి గొడ్డును దోలుకొనుచు,
ముందువెడలెడుమంద చూపునను మించఁ
హోయెనే యంచు నెలుఁగెత్తి కూయుచుండి,

నన్నున్ జూచుచు నన్నవాఁడు

"తమ కానందింప నేమున్న దామన్నా నీక్కై
రండి రండి" యని;

రమ్మన్నంతనే లేచితిన్
"అన్నా! తోఁచక యూరకే" ననుచు;
నే నం దంతపర్యంతముఁ గన్నారన్ గనినట్టి
పర్వ మది
యే కంటన్ గనన్ జెల్లనో॥

౨౦

ప్రకృతీ! నీకుమ మెట్టిదోకద
మహాపాషాణగుప్తార్థమున్
శకలంబుల్, శతముల్, సహస్రములుగా,
నానాఁడునున్ ద్రవ్వి నీఁ వికృతిఁ జేసినఁ గాని,
లేఱువిధిఁ గన్పించిచ్చుచుఁ జూపఱన్ సుకృతిన్ జేసెడు
వైపరీత్యములఁ గుఁ శుష్కింప వావంతయున్.

పెడపోటుల్ గునపంబు లెన్ని యిడెనో,
వేవేగ నాయన్నిఁటన్, గడువిద్ధూరము దోఁప,
శాడ్వలపు మోకల్ తన్నితే పైకి!
పాఱడుగున్ జెక్కిన యల్ల పల్లముల
నీ యాకాశమేఘంబు గన్పడఁగన్
మిక్కిలి నావులించుకొని సంపాదించితే నీరముల్!

అర్ధఖండితములై
యక్కడక్కడ నిల్చు నిడుదదిమ్మలు
నీట నీడఁ జూప;
ఒండొంటి నొఱయిక నులివు గొల్పెడు తెల్లు
క్రిక్కిఱియుచు మూలచక్కి బలియ;
ఎండ కెండుచు వాన కిగురొత్తు నొకపెద్దబూరుగు
వాయుసంబోధి కాఁగ;
చిరజీర్ణతములయ్యుఁ బరివేష్టనములగు
పోతగుట్టలు
శాంతి పొందుపఱుప;
చిన్నియల ముసుంగునగవు,
చిఱుత నుడువు,
నీదు కూడిక జలములు నెమ్మిఁదొర్చు.

దాన, దాన,
స్వస్వాంత మందందుకు కాఁగ
మఱచిపోనేర్తు వెప్పటి మాపుదలలు.॥

ఇది
ఇక్కడకు
సరి

ప్రబోధసూక్తి

— — "Short and unpretentious poems"
Realistic in setting,
Inventive in Substance
Quiet in style
Suggestive in method" — —

— — "అనతిదీర్ఘములును
అకృత్రిమములును నగు పద్యములు
కూర్పునఁ గన్నులఁగట్టి నట్లుండునవి
అంశమునఁ గల్పింపఁబడ్డవి
శైలిని శాంతిపూరితమైనవి
సాధనమున వ్యక్తివికసితమైనవి" — —

The Beacon.

వరుస	ఊహాలసందర్భము	రచన
౧	చీఁకటి-నదీరవము	16—9—1917
౨	ఎట్లు సతమొ	7—9—1917
౩	గుల్ల	5—6—1921
౪	పాఁతసనాయి	19—9—1917
౫	పడవ	12—1—1919
౬	మధురగీతిక	? —9—1922
౭	వట్టిపాట	6—1—1916
౮	వరికళ్ళము	11—1—1915
౯	ముదము	25—12—1919
౧౦	కడపటి గడ్డిమోపు	18—11—1917
౧౧	రుద్రభూమి—గోపకుఁడు	5—10—1916
౧౨	శోభ	?
౧౩	వర్ణము-వృత్తము	2—9—1918
౧౪	స్వాగతము	1—1—1915
౧౫	బోధిద్వయీప్రాచీనమ్ములు	1—3—1922
౧౬	పచ్చనినస్యము-దీపము	2—9—1918
౧౭	చింతపైఁగోయిల	5—7—1917
౧౮	వానవెనుక వెలుఁగు	22—8—1917
౧౯	ఏ కంటన్ గనన్ జెల్లెనో?	3—9—1916
౨౦	ఖనితస్థలి	21—8—1916

పుటలు ౧—౨౨ స్ఫురణ:—సర్వసామాన్యముగ హొన్నాహేంద్రవర శ్రీరంగపట్టణ ప్రాంతము. ఛందస్సు పద్య లక్షణము.